# కాంగ్రెస్ వస్తే చిమ్మ చీకట్లే

- అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- గులాబీమయమైన గ్రామాలు
- అడుగడుగునా పెద్దికి అపూర్వ స్వాగతం
- 6 గ్రామాల్లో బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం

నర్సంపేటరూరల్, నవంబర్ 21: కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రంలో మళ్లీ చిమ్మ చీకట్లేనని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జీజీఆర్‌పల్లి, చిన్నగురిజాల, గుంటూరుపల్లి, గురిజాల, రాములునాయక్‌తండా, మహేశ్వరంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ, బోనాలు, కోలాటాలతో పెద్దికి ఘన స్వాగతం పలికారు. రిటైర్మెంట్‌కు దగ్గరికొచ్చిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల పాలనలో సాధించలేని అభివృద్ధిని తాను సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఒకే టర్మ్‌లో ఎమ్మెల్యేగా గెలిసి ప్రగతిని పరుగులు పెట్టించినట్లు పెద్ది చెప్పారు. ప్రతిపక్షాలకు వైద్య, విద్య రంగాలపై ఏమాత్రం పట్టులేదని, సాగు నీటిపై అవగాహన లేదని, గ్రామీణ అభివృద్ధిపై ఏమాత్రం విజన్ లేదన్నారు. సబ్బండ వర్గాల ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. తాను నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మోతె కళావతి, జడ్పీటీసీ కోమాండ్ల జయ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జీలు మచ్చిక నర్సయ్యగౌడ్, మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కడారి కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్, సర్పంచ్‌లు గొడిశాల మమత-సదానందంగౌడ్, తుత్తూరు కోమల-రమేశ్, గడ్డం సుజాత-రాజు, ఎంపీటీసీ బండారు శ్రీలత-రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజా సేవకుడికి పట్టం కట్టండి

నల్లబెల్లి: తాను ప్రజా సేవకుడినని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనకు పట్టం కట్టాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. లెంకాలపెల్లికి చెందిన కాంగ్రెస్ నుంచి 30 కుటుంబాల కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పెద్ది వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన తనకు రైతు కష్టాలు తెలుసునన్నారు. అందుకే గోదావరి జలాలను తీసుకొచ్చి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసినట్లు చెప్పారు. కాంట్రాక్టులు చేసి నిధులను ల్యాప్స్ చేని అభివృద్ధిని వెనక్కి నెట్టిన చరిత్ర తనకు లేదని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తున్నానని, ప్రతిపక్ష పాత్రను కూడా తాను పోషించి కోట్లాది రూపాయలు తీసుకొచ్చి నర్సంపేటను ఆదర్శంగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. పార్టీలో చేరిన వారిలో ఈరబోయిన రమేశ్, అనుముల శ్రీనివాస్, ఇమ్మడి రవి, సింగిరెడ్డి రాజు, ఉపాస చందర్, గుండె రమేశ్, మామిండ్ల సారయ్య, రాజు, బోయిని పెద్ద వీరయ్య, ఈరబోయిన కుమారస్వామి, నితిన్, బోయిని సురేశ్, బత్తిని రాజయ్య, ఎలబోయిన ఓదెలు, కన్నెబోయిన చిన్నకొమురయ్య, గాదం పెద్దపోశాలు, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదం రాజుతో పాటు మరో 20 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరాయి. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కొత్తపెల్లి అశోక్, బోయిని పోశాలు, రేణుకుమార్, గన్నెబోయిన చేరాలు, గడ్డమీది రత్నాకర్, కిరణ్, కుమారస్వామి, రాజు, గణేశ్, కస్తూరి రవీందర్ పాల్గొన్నారు.



నర్సంపేటరూరల్: బతుకమ్మను నెత్తిన ఎత్తుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# రైతులను మోసం చేసిందే కాంగ్రెస్

- 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుందాం
- హస్తం పార్టీ గ్యారెంటీలపై ప్రజలకు నమ్మకం లేదు
- కర్ణాటక ప్రజలను ఆ పార్టీ మోసం చేసింది
- ల్యాండ్ పూలింగ్ అపోహ వద్దు
- కాంగ్రెస్ వస్తే మళ్లీ గ్రామాల్లో గొడవలే..
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వంచనగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ/దామెర, నవంబర్ 21: కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంటు ఇవ్వకుండా మోసం చేసిందని, ఆ పార్టీని మళ్లీ నమ్మి ఓట్లు వేస్తే మోసపోతామని పరకాల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని బొడ్డుచింతలపల్లి, వంచనగిరి, శాయంపేట గ్రామాల్లో మంగళవారం ఆన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించగా, వారు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆగం కావొద్దని, 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలని కోరారు. ఒక్కఛాన్స్ పేరుతో ప్రజలను మళ్లీ మోసం చేయటానికి కాంగ్రెస్ మీ ముందుకొస్తున్నదని, నమ్మితే ఆగమైతారన్నారు. కర్ణాటక ప్రజలు హస్తం పార్టీని నమ్మి ఓటేస్తే కరెంటు ఇవ్వకుండా మోసం చేసిందని గుర్తు చేశారు. టెక్స్‌టైల్ పార్కు కోసం 13 వందల ఎకరాల భూమిని సేకరించామన్నారు. పార్కులో త్వరలో ప్రారంభమయ్యే కిటెక్స్ కంపెనీలో 11 వేల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. గీసుగొండలో రౌడీల గొడవ లేకుండా పదేళ్ల నుంచి ప్రశాంతంగా ఉందని, మళ్లీ ఆ పరిస్థితి రానివ్వొద్దని కోరారు. శాయంపేట రైతులు టెక్స్‌టైల్ పార్కు కోసం తమ భూములను ఇచ్చి త్యాగం చేశారని, వారందరికీ పార్కులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బీఆర్‌ఎస్ గెలిస్తే ల్యాండ్ పూలింగ్ చేస్తారనే ప్రతిపక్షల ఆరోపణల్లో నిజం లేదన్నారు. మీ బిడ్డగా ముందుకొస్తున్నానని, మీరు ఆశీర్వదించి మళ్లీ గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కేదాసి అనిల్, ఎంపీటీసీ కాయిత భిక్షపతి, సొసైటీ చైర్మన్ కొల్లూరి రవీందర్, జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు యుగేంధర్, కొల్పుల కట్టయ్య, కొండా వెంకన్న, శ్రీనివాస్, ముంత రాజయ్య, కొంగర రవి, కొంగర చంద్రమౌళి, అక్తర్ పాషా, రాజు, చంటి, అజార్ మున్నా, కిశోర్‌కుమార్, బాబురావు పాల్గొన్నారు. అలాగే, దామెర మండలంలోని ఊరుగొండ, దామెరలో చల్లా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# ఉద్యమంలో, కష్టాల్లో ప్రతిపక్షాలు ఎక్కడ?

### ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట/హనుమకొండచౌరస్తా, నవంబర్ 21: వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, తనను మరోసారి ఆశీర్వదించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్‌ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణం 62వ డివిజన్‌లోని రహిమత్‌నగర్, శ్వేతార్క కాలనీ, విష్ణుపురి, సోమిడి తదితర కాలనీల్లో మంగళవారం ఆయన గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, పశ్చిమ కన్వీనర్ జనార్దన్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు. అలాగే, దాస్యం వాక్ అండ్ టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీలో వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. తనతోపాటు కేయూ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్, వాకర్స్ అసోసియేషన్ గవర్నర్ కుమారస్వామి, ఎల్లాగౌడ్, విజయ్ పాల్గొన్నారు. అంతే కాకుండా దాస్యం 59వ డివిజన్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో పార్కులు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీరోడ్లు, డ్రైనేజీల వ్యవస్థ మెరుగుపడిందన్నారు.



దాస్యంపై పూలు చల్లి స్వాగతం పలుకుతున్న ప్రజలు

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Parkal Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Banoth Santhosh S/o Linga Resident of H.No. 3-137, Muguthum Thanda, Oblapur, Jangaon by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open land admeasuring 150.00 Sq.yds or 125.41 Sq.mts out of Sy.No. 463B/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1 of Unikicherla Revenue Village, Dharmasagar Mandal, within the limits of Greater Warangal Municipal Corporation, Hanumakonda District, Registration District Warangal and it is in the jurisdiction of the Sub-Registrar Bheema devarapally and bounded by East: Plot of P. Anandeep, West: 30-0 Fts Wide Road, North: Plot of M. Sudhakar, South: Plot of Halavath Ravinder.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Gugulothu Padma W/o G. Ravinder Resident of H.No. 8-8, Bikoji Nayak Thanda, Sangem by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that the R.C.C. roof house with open place property bearing GP H.No. 8-14, (Assessment No. 357), admeasuring to an extent of 187.00 Sq.yds (or) 156.35 Sq.mts, R.C.C. Plinth Area: 659.65 Sq.fts situated at Bikojinayak Thanda Village & (G.P.), Elugur Rangampet Revenue Village, Sangem Mandal, Warangal District, within the limits of Gramapanchayath Board Bikojinayak Thanda, and within the limits of Registration District Warangal and Sub-Registrar, Warangal (Rural) and There is no Survey Number of this property bounded by : East: House of Angothu Hanmu, West: House of Gugulothu Harisingh, North: G.P. Road, South: House of Gugulothu Lachiram.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Ganipaka Ajay S/o Babu Resident of H.No. 9-97/1, Rapakapalli, Dharmasagar, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that the piece and parcel of house admeasuring to an extent of 122.00 Sq.yds (or) 102.00 Sq.mts, ACC sheets plinth area 168.00 sq.fts bearing H.No. 9-97/1 (House Assessment No. 2949), Situated at Rapakapalle (Gramapanchayath), Dharmasagar (Revenue Village) and (Mandal), Hanumakonda (District), with the Minor Grampanchayath Rapakapalle Limits under the jurisdiction of Sub District Bheemadevarapally (2001) and Registration District Warangal bounded by North: Road, South: House of Ganipaka Ajay, East: Road, West: House of Vasukula Sudhakar.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Mattewada Vimala W/o Mattewada Komuraiah Resident of H.No. 1-107, Uduthagudem (Vi), Inole (M), Warangal (D) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The existing RCC roof house with open place property bearing GP H.No. 1-107, situated at Uduthagudem Village, Inavolu Mandal, Hanumakonda District to an extent of 182.93 Sq.yds (or) 152.95 Sq.mts., and within the limits of Grampanchayath Board Uduthagudem and within the Registration District Warangal and within the jurisdiction of joint sub-Registrar Office, Warangal Fort and the following boundaries East: Road, West: House of G. Buchaiah, North: C.C. Road, South: Open Land of G. Radhika.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Modem Manoj Kumar S/o Ramesh Resident of H.No. 2-32, Hasanpathi Siddhapoor, Warangal-506006 by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Vacant land plot admeasuring to an extent of 261.89 Sq.yds equivalent to 218.96 Sq.mts out of Sy.No. 275 of Waddepally Revenue Village, Situated at Excise Colony, within the limits of Greater Warangal Municipal Corporation, previously Warangal Urban District, presently Hanumakonda City and District, and within the Registration district jurisdiction of District Registrar Warangal and Sub District Jurisdiction held by the Joint Sub-Registrar-I & II, R.O. Warangal falling under these boundaries: East: Plot of Modem Ramesh, West: 30-0" wide Road, North: H.No. 2-7-333/1 of Kanatala Ramchandra Reddy, South: 30-0" wide Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

## అనాథ పిల్లలకు ఉచిత వసతి

అనాథ పిల్లలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆర్ఫనేజ్ హోమ్‌లో చేర్పించాలని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ : డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్: పెద్ది వెంకటనారాయణ గౌడ్, ట్రెజరర్: బొమ్మినేని పాపి రెడ్డి కోరారు. అనాథ పిల్లలను అక్కున చేర్చుకొని చదువు మరియు వసతి సౌకర్యము ఉచితముగా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆర్ఫనేజ్ హోమ్ నిర్వహణకు హనుమకొండలోని రాంనగర్‌లో అధునాతనమైన భవనాన్ని అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్ఫనేజ్ హోమ్ నిర్వహణకు కీ॥ శే॥ భోగవల్లి రాజేశ్వర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అనాథ పిల్లల పాలనా, పోషణ చేపట్టేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంస్థపై నమ్మకంతో మేనేజింగ్ ట్రస్టీ : రిటైర్డ్ ఐపీఎస్ అధికారి : పాపారావు నిర్వహణ బాధ్యతలను అప్పగించినట్లు వివరించారు. ఈ ఆర్ఫనేజ్ హోమ్ లో మొదటగా తల్లి, తండ్రి ఇద్దరు లేని పిల్లలకు ప్రాధాన్యత కల్పించనున్నట్లు, పిల్లలు లభించని పక్షంలో తల్లి లేదా తండ్రిగాని లేని నిరుపేద పిల్లలకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు గల అనాథ పిల్లలకు 30 మందికి ఉచితముగా చదువు మరియు వసతి సౌకర్యము కల్పించనున్నట్లు తెలిపారు. ఆర్ఫనేజ్ హోమ్ నిర్వహణ విజయవంతమైతే హనుమకొండ సమీపంలోని అమ్మవారిపేటలో గల ట్రస్ట్‌కు సంబంధించిన సుమారు అర ఎకరం భూమిని విరాళంగా ఇవ్వడానికి మేనేజింగ్ ట్రస్ట్ : పాపారావు అంగీకారం తెలిపినట్లు పాలకవర్గం పేర్కొన్నారు.

**INDIAN RED CROSS SOCIETY**
# 2-7-941, Opp: Collectorate, Subedari, Hanumakonda.
Cell : 9154466212